



# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కనరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శనివారం 17- ఫిబ్రవరి- 2024








POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com

Ph: 8019014080

Office: # 8-3-1113/2B, Kesavanagar, Srinagar Colony, Hyderabad -73

DIGITAL SCREENING ASSISTANCE

SANDHYA
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM






# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper








ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శనివారం 17- ఫిబ్రవరి- 2024


## క్రైమ్ థ్రిల్లర్ 'ఆరంభం'



మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కల్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఆరంభం'. అజయ్ వి. నాగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్.టి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను యువ హీరో నాగచైతన్య విడుదల చేశారు. థ్రిల్లర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించిందని నాగచైతన్య చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఒక కేసుకు సంబంధించిన పరిశోధన నేపథ్యంలో టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. క్రైమ్ ఇన్సిడెంట్ చుట్టూ నడిచే ఈ కథలో ఊహాతీత మలుపులుంటాయని, సరికొత్త కథ, కథనాలతో ప్రేక్షకులను థ్రిల్‌ను పంచుతుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: దేవ్ దీప్ గాంధీ కుండు, సంగీతం: సింజిత్ యర్రమిల్లి, సంభాషణలు: సందీప్ అంగడి, దర్శకత్వం: అజయ్ నాగ్ వి.

## మైండ్ బ్లోయింగ్ యాక్షన్ సీన్ తో వార్ 2 మొదలు పెట్టబోతున్న హృతిక్ రోషన్



ఫైటర్ చిత్రం విడుదలైన నెలలోనే స్టార్ హీరో హృతిక్ రోషన్ తన తదుపరి చిత్రం కోసం కసరత్తులు మొదలు పెట్టారు. జనవరి 25న విడుదలైన ఫైటర్ చిత్రం థియేటర్స్‌లో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్న సంగతి తెలిసిందే. హృతిక్ నటించబోయే తదుపరి చిత్రం ఏదో కాదు ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న వార్ 2. రీసెంట్ ఇంటర్వ్యూలో సైతం హృతిక్ ఈ చిత్ర షూటింగ్ గురించి మాట్లాడారు. అతిత్వరలో వార్ 2 మొదలు కాబోతోంది. బహుశా నాకు ఊపిరి తీసుకునే టైం కూడా ఉండదేమో అని తెలిపారు.



## అప్పుడు సరోజ.. ఇప్పుడు శీలావతి?

'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' తర్వాత అనుష్క నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు. కథల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరించడమే ఈ గ్యాప్‌కి కారణం అని తెలుస్తున్నది. ఎట్టకేలకు స్వీటీ ఓ చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. కథను ఓకే చేయడమేకాక, గప్‌చుప్‌గా షూటింగ్ కూడా కానిచ్చేస్తున్నది. ఇంతకీ ఆ సినిమా ఏంటో! అనుకుంటున్నారా? అనుష్కతో 'వేదం' లాంటి గొప్ప సినిమాను తెరకెక్కించిన క్రిష్ దర్శకత్వంలో మళ్లీ ఓ సినిమా చేస్తున్నది అనుష్క. ఈ సినిమాకు 'శీలావతి' అనే ఆసక్తికరమైన టైటిల్ ఖరారు చేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నిజానికి 'శీలావతి' అంటే ఓ రకం చేప పేరు. మరి ఈ సినిమాకు ఆ పేరు పెట్టడానికి గల కారణం ఏంటి? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. 'వేదం'లో అనుష్క పోషించిన సరోజ పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయింది. రానున్న ఈ 'శీలావతి' కూడా ఆమె కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిపోతుంది అని యూనిట్ సభ్యులు అంటున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో ఈ చిత్రం రూపొందుతున్నట్టు టాక్. సాయిమాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నారు. క్రిష్, సాయిమాధవ్ కలయికలో వచ్చిన కృష్ణంవందేజగద్గురుమ్, కంచె, గౌతమీపుత్ర శాతకర్ణి చిత్రాలు ఎంతటి విజయాలను అందుకున్నాయో తెలిసిందే. వాటికి ఏ మాత్రం తగ్గని సామాజిక స్పృహతో కూడిన ఇతివృత్తంతో ఈ సినిమా రూపొందుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతున్నది.

## ఆ ఒక్కటీ అడక్కు




కెరీర్ ప్రారంభమైన నాటినుంచి కామెడీ సినిమాలకే పెద్ద పీట వేస్తూ యాభై పైచిలుకు చిత్రాలు పూర్తిచేసేశారు అల్లరి నరేశ్. సెకండ్ ఇన్నింగ్స్‌మొదలయ్యాక, కామెడీని పక్కనపెట్టి సీరియస్ పాత్రలను ఎంచుకుంటూ నటుడిగా కూడా సత్తా చాటుతూ వచ్చారు. కాగా, ఇప్పుడు మళ్లీ కామెడీ జానర్‌కి తిరిగివచ్చారాయన. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం చేస్తూ 'ఆ ఒక్కటీ అడక్కు' పేరుతో సినిమా చేస్తున్నారు అల్లరి నరేశ్. రాజీవ్ చిలక నిర్మిస్తున్న ఈ చిత్రం టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమా ఇప్పటికీ చాలామందికి అభిమాన చిత్రం. ఇప్పుడు ఆయన తనయుడు అల్లరి నరేశ్ అదే పేరుతో సినిమా చేయడం ఇక్కడ ఆసక్తిని రేకెత్తిస్తున్న అంశం. ఇందులో గణ అనే పాత్రను పోషిస్తున్నారు నరేశ్. అతని పెళ్లి గురించి ఇంట్లోవాళ్లూ, బయట మిత్రులు అడగడంతో 'ఆ ఒక్కటీ అడక్కు' అని 'పెళ్లి అనేది పాన్ ఇండియా సమస్య' అని చెప్పడం గ్లింప్స్‌లో హైలైట్. వచ్చే నెల 22న విడుదల కానున్న ఈ చిత్రంలో 'జాతిరత్నాలు'ఫేం ఫరియా అబ్దుల్లా కథానాయిక. ఈ చిత్రానికి కెమెరా: సూర్య, సంగీతం: గోపీసుందర్.

## వి.ఎన్.ఆదిత్య దర్శకత్వంలో 'లవ్@65'



రాజేంద్రప్రసాద్, జయప్రద జంటగా వి.ఎన్.ఆదిత్య దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'లవ్ @ 65'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు.


